# Viswa Yodula Vijaya Gaanam

Singer: Vijaya Vipanchi

---

## TELUGU

విశ్వ యోధుల విజయ గానం మహానాదం వినండోయ్
వీర హైందవ సింహనాదం నాంది పలికే మహానాదం ||మహానాదం||

విజయమేయను వీర శంఖపు గగన ఘోషను వినగ రండోయ్
రసమయమ్మగు వంశి రవముల రుచులనెన్నో చూడరండోయ్
ధ్వం ధ్వమ్మను పణవ ధ్వనితో పదం పాడగ పదండోయ్
ఝణణ ఝణణను ఝల్లరులతో కదన మాడగ కదలిరండోయ్ ||మహానాదం||

అసుర బలమును మట్టుబెట్టిన ఉగ్ర నరసింహుని నినాదం
రావణుని సంహర మొనర్చిన రామబాణపు హూంకారం
శత్రు శిర విచ్ఛేద శస్త్రం సుదర్శన రణ ఘీంకారం
అరి భయంకర భరత సైనిక వీర వర విజ్రుమ్భణం ||మహానాదం||

దేశ ధర్మోద్ధరణ చేద్దాం శత్రు శేషం త్రుంచి వేద్దాం
వ్యక్తి వ్యక్తిని సంస్కరించి జాతి శక్తిగ మలచి వేద్దాం
నిత్య సాధన తంత్ర పథమున సంఘటితముగ సాగుదాం
పరమవైభవ దివ్య మంత్రం నరనరమ్మున నింపుదాం ||మహానాదం||

Generated by Vijayavipanchi